09-02-2025
ఆదివారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 146 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ చరిత్ర
# తిరగరాసిన నరేంద్ర మోడీ

- **70 అసెంబ్లీ స్థానాలకు గాను 47 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ బీజేపీ, 23 స్థానాల్లో ఆమ్ఆద్మీ పార్టీ**

**జయభేరి, న్యూ ఢిల్లీ :**

ఢిల్లీ ఎన్నికల ఫలితాల మధ్య బిజెపి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో బీజేపీ ఢిల్లీకి వస్తుంది అనే కొత్త పోస్టర్ ను షేర్ చేసింది, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకొని ఢిల్లీలోని పార్టీ కార్యకర్తలు ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీ బీజేపీ ఘన విజయం సాధించింది. 12 ఏళ్ల ఆమ్ఆద్మీ పార్టీ పాలనకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారు. తాజా సమాచారం మేరకు 70 అసెంబ్లీ స్థానాలకు గాను 47 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ బీజేపీ 23 స్థానాల్లో ఆమ్ఆద్మీ పార్టీ ఏపీపీ అభ్యర్థులు లీడ్‌లో కొనసాగుతున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 47 శాతం ఓట్ షేర్ సాధించి అగ్ర స్థానంలో నిలిచింది. ఆప్ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం గట్టిగానే పని చేసింది. ఎన్నడూ లేనివిధంగా బీజేపీ కి దళిత, ఓబీసీ ఓటర్లు మద్దతు లభించింది. మరోవైపు ఆమ్ఆద్మీ, కాంగ్రెస్ పార్టీ లు విడివిడిగా పోటీ చేయడం వల్ల బీజేపీ లాభ పడిందని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రా యాలను వ్యక్తం చేస్తున్నారు.

# మళ్లీ విస్తరణకు బ్రేక్




2 లో

**రాహుల్‌ంధీకి నాకు మధ్య గ్యాప్ లేదని, మా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం ఉందన్నారు. రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాహుల్‌తో తన అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే తనకేంటి? అని, ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్టానం దృష్టిలో ఉంటాయని ఆయన అన్నారు. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటానని, వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవని ఆయన తెలిపారు.పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే తన లక్ష్యమని, పని చేసుకుంటూ పోవడమే తనకు తెలుసనీ ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళతామన్నారు. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలన్న ఆలోచన తమకు లేదన్నారు.**

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:**

తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రివర్గంలో తీసివేతలు, కూడికలపై అధిష్టానానిదే తుది నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ శుక్రవారం మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తనకు రాహుల్‌ంధీకి మధ్య గ్యాప్ లేదని, మా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం ఉందన్నారు. రాహుల్‌గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాహుల్‌తో తన అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే తనకేంటి? అని, ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్టానం దృష్టిలో ఉంటాయని ఆయన అన్నారు. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటానని, వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవని ఆయన తెలిపారు.పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే తన లక్ష్యమని, పని చేసుకుంటూ పోవడమే తనకు తెలుసనీ ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం

...మిగతాది 2 లో



# ప్రజల తీర్పును స్వీకరిస్తాం

**జయభేరి, న్యూఢిల్లీ:**

ఢిల్లీ ఎన్నికలు ఫలితాలపై మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి స్వీకరిస్తాం. విజయం సాధించిన బీజేపీ పార్టీకి కృతజ్ఞతలు. బీజేపీ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నాను. మేము కేవలం ప్రతిపక్ష పాత్రనే కాకుండా, ప్రజల కష్ట సుఖల్లో పాలుపంచుకుంటామని అన్నారు.

## ప్రపంచాన్ని కుదిపేస్తున్న డీప్ సీక్

2 లో

# ఆపరేషన్ అరణ్య

**జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 8:**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయితీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ పంచాయితీలలో ఎలాంటి సంస్కరణలు తీసుకొచ్చాడో మనమంతా చూస్తూనే ఉన్నాం. కేవలం ఆరు నెలల కాలం లో పల్లెల్లో ఉండే సమస్యలన్నిటినీ గ్రామసభలు ద్వారా తెలుసుకొని, వాటిని పరిష్కరించి, ప్రతీ పల్లెలోనూ రోడ్లను వేయించి చరిత్ర సృష్టించాడు. దేశం మొత్తం ఈ విషయం లో మన ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసేలా చేసాడు. రెండవ విడత గ్రామసభలు ఏర్పాటు చేసేలోపు, పవన్ కళ్యాణ్ తాను తీసుకున్న శాఖలలో ఒకటైన అటవీ శాఖపై ఇప్పుడు ద్రుష్టి పెట్టాడు. అడవులను కేంద్రంగా చేసుకొని ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయో మనమంతా చూస్తూనే ఉన్నాం, ముఖ్యంగా శేషాచలం అడవుల్లో దొరికే ఎర్ర చందనాన్ని దోచుకుంటూ విదేశాలకు అక్రమ రవాణా చేయడం ఎన్నో దశాబ్దాల నుండి మనం చూస్తూనే ఉన్నాం. దురదృష్టం ఏమిటంటే అప్పట్లో పోలీసులే స్మగ్లర్లకు దారి చూపించేవారు. పవన్ కళ్యాణ్ 'ఆపరేషన్ అరణ్య' పేరుతో మన రాష్ట్రంలో ఉన్న అధ్వనులను ద్వంసం చేస్తున్న వాళ్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యాడు. ఈ 'ఆపరేషన్ అరణ్య' ద్వారా ముఖ్యంగా ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా చేసేవారిపై ఉక్కుపాదం మోపనున్నాడు. అందుకు

...మిగతాది 2 లో





# కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తో భట్టీ బేటీ

**జయభేరి, న్యూఢిల్లీ :**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం కేంద్ర మంత్రి నివాసంలో కలిసారు. రాష్ట్రానికి కేంద్రం నుండి రావలసిన ఆర్థిక వనరులకు సంబంధించి ఈ క్రింది అంశాల గురించి వారికి విజ్ఞప్తి చేసారు. వివిధ కార్పొరేషన్లు/ఎకస్పివిల ఋణ పునర్వ్యవస్థీకరణ, ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ. తెలంగాణ

...మిగతాది 2 లో

# గులాబీ బాస్‌కు ఓటమి భయం..!



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:**

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి రాజుకుంటున్నా రెండు సార్లు అధికారం చెలాయించిన బీఆర్ఎస్‌లో మాత్రం చలనం కనిపించడం లేదు. తమకు అంతో ఇంతో పట్టున్న కరీంనగర్ నుంచి తాము పోటి చేస్తామని పలువురు ఆశావహులు ముందుకొస్తున్నా.. గులాబి బాస్

...మిగతాది 2 లో



# సీఎం రేసులో పర్వేష్ వర్మ

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. పర్వేష్ వర్మ తొలిసారిగా మే 2014లో 16వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2019 జాతీయ ఎన్నికలలో తిరిగి ఎన్నికయ్యారు. గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న పర్వేష్ వర్మ.. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో న్యూ ఢిల్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగి, ఆప్ అధినేత కేజ్రీవాల్‌పై విజయం సాధించారు.బీజేపీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే పర్వేష్ వర్మ. దేశ రాజధానిలోని అత్యంత ప్రభావవంతమైన రాజకీయ కుటుంబాలలో ఒకరు. అతని మామ ఆజాద్ సింగ్ ప్రస్తుతం ఉత్తర ఢిల్లీ మున్సిపల్

...మిగతాది 2 లో

jayabheridaily.com

ప్రభాత జయభేరి

# ప్రపంచాన్ని కుదిపేస్తున్న డీప్ సీక్

**డీప్ సీక్ మార్కెట్ లోకి రావడంతోనే సంచలనం రేపింది. వస్తూనే అమెరికా స్టాక్ మార్కెట్ ను గడగడలాడించింది. దీంతో యూఎస్ టెక్ స్టాక్ లను భారీగా అమ్ముకోవాల్సి వచ్చింది. డీప్ సీక్ దెబ్బకు ఎన్విడియా, ఒరాకిల్ తో సహా అనేక మంది బిలియనీర్లు భారీ నష్టాల భారిన పడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే చైనా కు చెందిన డీప్ సీక్ ఏఐని చూసి అమెరికా కూడా భయపడింది.**




**డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఏఐ మోడల్ ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్ చేసుకున్నారు. డీప్ సీక్ ఏఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఏఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్ ను డెవలప్ చేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు.ఏఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషులకంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత.**

చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ అనే వ్యాపారవేత్త ఏఐ కంపెనీ డీప్ సీక్ ఏర్పాటు చేశారు. చైనా తక్కువ ఖర్చుతో డీప్ సీక్ ఏఐని తయారు చేసి ఉచితంగా అందించింది. దీంతో ప్రపంచంలోని టాప్ టెక్ కంపెనీల స్టాక్ పతనమయ్యాయి. ఇంతటి సంచలనం రేపిన డీప్ సీక్ ఏఐ వాడకాన్ని పలు దేశాలు నిషేధించాయి. చైనా తీసుకువచ్చిన డీప్ సీక్ ఏఐ ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పరిశ్రమను కుదిపేసింది. చాట్ జీటీపీకి ప్రధాన ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చింది. కానీ కొద్ది రోజుల్లోనే ఈ చైనీస్ స్టార్టప్ అనేక నియంత్రణ సంస్థల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంది. మన దేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ఉద్యోగులను డీప్ సీక్ వాడవద్దని హెచ్చరించింది. దీని వల్ల సమాచార గోప్యతకు ప్రమాదం ఏర్పడవచ్చని హెచ్చరించింది. ఈ టూల్ వినియోగించడం వల్ల డేటా లీక్ అవుతుందని భావిస్తోంది. మనతో మరికొన్ని దేశాలు కూడా డీప్ సీక్ ఏఐని నిషేధిస్తూ చర్యలు తీసుకున్నాయి. దానిపై పూర్తిస్థాయిలో లేదా ప్రభుత్వ వినియోగ నిషేధం ఉన్న దేశాలు వివరాలు ఇలా ఉన్నాయి.అమెరికాకు ధీటుగా చైనాను నిలిపేందుకే కొత్త చాట్ బాట్ రూపొందించినట్టు చెప్పాడు. డీప్ సీక్ ఉత్పాదక ఏఐ మోడల్ రిలీజ్ వల్ల అమెరికాలోని టెక్ స్టాక్ లలో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రముఖ చిప్ కంపెనీ అయిన ఎన్విడియా దాదాపు 600 బిలియన్లు నష్టపోయింది. ఓరాకిల్ చైరమ్ లారీ ఎల్లిసన్ కు 27.6 డాలర్లు, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ కు 20.8 బిలియన్ డాలర్ల నష్టం కలిగిందిఇప్పటికే చైనా ఏఐపై అనేక విమర్శలు వచ్చాయి. దాని వల్ల దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందంటూ పలు దేశాలు నిషేధం విధించాయి. ఇప్పుడు మరో కొత్త విషయం ప్రపంచాన్ని షాక్ కు గురి చేస్తోంది. డీప్ సీక్ ఏఐని వాడుకుని హ్యాకర్లు అనేక దారుణాలకు పాల్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తాజా చెక్ పాయింట్ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఏఐ మోడల్ ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్ చేసుకున్నారు. డీప్ సీక్ ఏఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఏఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్ ను డెవలప్ చేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు.ఏఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషులకంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత. అయితే కొత్త ఏఐ మోడళ్లపై అప్రమత్తంగా ఉండాలని భద్రతా నిపుణులు చెబుతున్నారు. చెక్ పాయింట్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ విడుదల చేసే వార్షిక నివేదికను చెక్ పాయింట్ నివేదిక అంటారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక విషయాలను దీనిలో ఉంటాయి. డీప్సీక్ ఏఐ మోడల్ని డీప్సీక్ ఆర్1 అని పిలుస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఫైనాన్స్లో స్పెషలైజేషన్ చేసిన ఇంజినీర్, ఎంటర్ప్రెన్యూర్ లియాంగ్ వెన్ఫెంగ్ 2023లో ఈ డీప్సీక్ని స్థాపించారు. డీప్సీక్ సృష్టించడానికి ముందు, ఆయన ఆర్థిక డేటాను విశ్లేషించడానికి ఏఐని ఉపయోగించే హెడ్జ్ ఫండ్కు నాయకత్వం వహించారు.ఇప్పుడు లియాంగ్ బృందంలో అగ్రశ్రేణి చైనా విశ్వవిద్యాలయాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఈ కంపెనీ ఓపెన్సోర్స్ ఏఐ మోడల్స్ని డెవలప్ చేసింది. వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న డెవలపర్స్కి ఇచ్చింది. వారు తమ టెక్నాలజీని మెరుగుపరుచుకునేందుకు డీప్సీక్ ఆర్ని వాడుకుంటున్నారు. డీప్సీక్ సంచలనంగా మారడంతో దానిని ఇప్పుడు ఓపెన్ఏఐకి చెందిన చాట్జీపీటీతో పాటు ఇతర ఏఐ మోడల్స్తో పోల్చుతున్నారు. ప్రాంప్ట్కి సమాధానం ఇచ్చే ముందు రీజనింగ్ కూడా ఇస్తుండటం.. ఇతర మోడల్స్కి డీప్సీక్ ఆర్1కి మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం. సక్సెస్ఫుల్ ఓపెన్ఏఐ టెక్నాలజీతో ఇది సమానంగా పనిచేస్తుందని సంస్థ చెబుతోంది.ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. మోస్ట్ సక్సెస్ఫుల్ ఏఐ మోడల్స్ని రన్ చేసేందుకు సంస్థలు బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తుంటే, వాటిల్లో సగం కూడా ఖర్చు చేయకుండానే ఏఐ మోడల్స్ని తీసుకొచ్చింది డీప్సీక్.అంతేకాదు, ప్రత్యర్థి మోడల్స్తో పోల్చితే తన ఆర్ఐ.. మాథ్స్, జీకే, క్వశ్చన్ అండ్ ఆన్సర్ పర్ఫార్మెన్స్లో చాలా బెటర్ అని డీప్సీక్ చెబుతోంది.ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడులలో 44 శాతం పెరుగుదల నమోదైందని తాజా నివేదికలో తెలిసింది.పంచంలోనే డీప్ సీక్ ఏఐని నిషేధించిన మొదటి దేశం ఇటలీ. గత నెలలోనే ఈ మేరకు చర్యలు తీసుకుంది. దేశంలోని యాప్ స్టోర్ల నుంచి యాప్ ను తొలగించింది. ఆ స్టార్టప్ యూజర్ డేటాను ఎలా నిర్వహిస్తారనే దానిపై ఇటలీ గోప్యతా వాచ్ డాగ్, ఇటాలియన్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ (డీపీఏ) సమాచారం కోరిన తర్వాత ఈ నిషేధం అమల్లోకి వచ్చిందితైవాన్ తన ప్రైవేటు పౌరులను డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకుండా ఇంకా నిషేధం విధించలేదు. కానీ దాని నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి. ఆ దేశ ప్రభుత్వ రంగ సంస్థల్లో మాత్రం చైనీస్ ఏఐపై నిషేధం ఉంది. తైవాన్, చైనా మధ్య చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది. తైవాన్ తమ భూభాగమని చైనా వాదిస్తోంది. డీప్ సీక్ ఏఐ వల్ల తమ రహస్య సమాచారానికి ప్రమాదం కలుగుతుందని తైవాన్ భావిస్తోంది.చైనా డీప్ సీక్ ఏఐపై ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా నిషేధం విధించింది. ప్రభుత్వ ఉద్యోగులు డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకూడదని ఆదేశాలు జారీ చేసింది. దాని వల్ల తమ దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందని భయపడుతోంది. అయితే వ్యక్తిగతంగా పౌరులకు మాత్రం నిషేధం లేదు. అయితే చైనా చాట్ బాట్ తో జాగ్రత్తగా ఉండాలని వారిని హెచ్చరించింది.

# గులాబీ బాస్‌కు ఓటమి భయం..!

మాత్రం పోటీకి ససేమిరా అంటున్నారంట. ఏ ఎన్నికలు అయినా ఉప ఎన్నికలు అయినా సై అంటూ గేరు మార్చి స్పీడ్ పెంచే కారు పార్టీలో ఈ సారి మాత్రం అసలు కదలికే కనిపించడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతున్నా.. ఆ పార్టీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఇప్పటికీ ఇంకా సైలెంట్ గా ఉండడానికి కారణం ఏంటి?తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయిన రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. నామినేషన్ల పర్వం కొనసాగుతుంది.. అయితే ఆ ఎన్నికలతో తమకేం సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు గులాబీ పార్టీ పెద్దలు.. లోక్‌సభ ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్ తో.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ అంటే భయపడి పోతున్నట్లు కనిపిస్తున్నారు. నామినేషన్ల పర్వం కొనసాగుతున్న ఇప్పటికి పోటీ చేసే విషయంలో స్పష్టత ఇవ్వడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పరాజయం పాలైతే ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై మరింత రిఫ్లెక్ట్ అవుతుందన్న ఆందోళనతో ఈ ఎన్నికలకు దూరంగా ఉండాలని భావిస్తున్నారంట.వాస్తవానికి పట్టభద్రులు, ఉపాధ్యాయులకి పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిందేమి లేదు. ముఖ్యంగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రెండు సార్లు అధికారంలో ఉన్న పట్టభద్రుల సమస్యలు తీర్చడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం అయ్యిందన్నది కాదన లేని వాస్తవం.. ఇది గత ఎమ్మెల్సీ ఎన్నికలలోనే రుజువు అయ్యింది. శాసన మండలిలో ప్రశ్నించే గొంతుక ఉండాలని అధికారం లో ఉన్న బీఆర్ఎస్‌ని కాదని పెద్దాయన జీవన్ రెడ్డి కి పట్టం కట్టారు కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటర్లు.అధికారం లో ఉన్నప్పుడే పట్టభద్రులు తిరస్కరించడంతో.. ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయాలంటేనే ఆమడ దూరంలో ఉంటుంది బీఆర్ఎస్.. అసెంబ్లీ ఎన్నికలలో పరాజయంతోనే కుంగి పోయిన కారు పార్టీకి పార్లమెంటు ఎన్నికలలో కోలుకోలేని దెబ్బ తగిలింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలుచుకోలేక గుండుసున్నాకే పరిమితం అయ్యింది. రెండు సార్లు అధికారం వెలగపెట్టిన ఆ పార్టీకి సగం లోక్‌సభ స్థానాల్లో డిపాజిట్లు కూడా దక్కలేదంటే.. ప్రజలు ఆ పార్టీని ఏ స్థాయిలో తిరస్కరించారో అర్థమవుతుంది.ఆ దెబ్బతో పార్లమెంటు ఎన్నికల తరువాత గులాబాస్ కెసిఆర్ పూర్తిగా ఫాంహౌస్ కే పరిమితం అయ్యారు. ఆయన అధికారం లో ఉన్నప్పుడు ఏనాడు కూడా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం పై దృష్టి పెట్టలేదు. ఎవరిని నిలబెట్టినా తన ముఖం చూసి ఓటేస్తారన్న ఓవర్ కాన్ఫిడెన్స్‌తో సంస్థాగతం పార్టీని బలోపేతం చేయాలన్న అంశాన్నే పట్టించుకోలేదు. ఆ ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. గతంలో బీఆర్ఎస్‌లో చేరడానికి నేనంటే నేనని పోటీ పడి వచ్చిన నాయకులు ఇప్పుడు నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఉద్యమం సమయం నుంచి ఆ పార్టీతో ఉన్న వారు తప్ప అధికారాన్ని చూసి వచ్చి చేరిన వారంతా కారు దిగేసి ఎవరి దారి వారు చూసుకుంటున్నారు.పార్లమెంటు ఎన్నికల తరువాత కేసీఆర్ ప్రజలకు దూరమవ్వడంతో.. బీఆర్ఎస్ పార్టీ జవసత్వాలు లేకుండా తయారైంది.



పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు ఎంత బూస్టప్ ఇవ్వడానికి ట్రై చేస్తున్నా.. వలసలు మాత్రం ఆగడం లేదు. ఉన్న నాయకులు, కేడర్ కూడా పార్టీ పిలుపు ఇస్తే తూతు మంత్రంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇంత జరుగుతున్నా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం కోసం ఒక్కటంటే ఒక్క మీటింగ్ కూడా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ఓటమి తరువాత నిర్వహించలేకపోయారు.అటు చూస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెలాఖరులో భారీ బహిరంగసభ అంటున్నారు. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయి.
అదే రోజు ఫలితాలు వెలువడతాయి. అంటే 28 రోజులు మాత్రమే ఉండే ఫిబ్రవరి నెల ఆఖరులో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. మరి అటువంటప్పుడు కేసీఆర్ భారీ బహిరంగ సభ ఎలా పెడతారో? అన్న డౌట్లు గులాబీ శ్రేణుల్లోనే వ్యక్తమవుతున్నాయి.ఏడాది నుంచి కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమై .. అప్పుడప్పుడు స్టేట్ మెంట్లకు పరిమితమవుతుండటంతో గులాబీ కేడార్ ఆయన్ని నమ్మే పరిస్థితి లేకుండా పోయింది. అది గ్రహించే అసలు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతే మర్చిపోయినట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారంట. స్థానిక సంస్థలు సమీపించడానికి ముందు ఎమ్మెల్సీ పోరులో నిలబడి అంతో ఇంతో సత్తా చాటుకుంటే పార్టీకి జవసత్వాలు వచ్చేవని.. అయితే ఆయన అసలుకే కాడె వదిలేయడం కేడర్‌కు మింగుడు పడటం లేదంట. దాంతో క్యాడర్ కూడా అధిష్టానం లేని పట్టింపు మాకేం అనుకుంటున్నారో ఏమో అసలా ఎన్నికల గురించి ఆలోచించడమే మానేశారు.తెలంగాణలో బీఆర్ఎస్ గ్రౌండ్ లెవల్ నుండి బలంగా ఉండేది. ఉద్యమ పార్టీ నుంచి పొలిటికల్ పార్టీగా మారడంతో గట్టి క్యాడరే ఉంది. అయితే ఇప్పుడు కార్యకర్తలకి దిశానిర్దేశం చేసేవారే కరువయ్యారు. అటూ కేసీఆర్ పూర్తిగా రెస్ట్‌లో ఉండడం.. దిశానిర్దేశం చేయాల్సిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి కేసులతో అవినీతి మరకలు అంటుకోవడం.. ఆయన పార్టీ బలోపేతం కంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించడానికే ప్రాధాన్యత ఇస్తుండటం.. కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాం కేసులో ఇరుక్కుని జైలుకి వెళ్ళిరావడం ఇప్పుడు బీఆర్ఎస్ ని పూర్తిగా డిఫెన్స్‌లో పడేసిందని చెప్పవచ్చు..ఇలాంటి పరిస్థితుల్లో కేడర్‌ని యాక్టివ్‌గా ఉంచాలంటే ఏదో ఒక యాక్టివిటీ కావాలి. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపోటములు ఎలా ఉన్నా పోటీ చేస్తే పార్టీకి పునరుజ్జీవం వస్తుందని పార్టీ శ్రేణులు భావించాయి.
అయితే ఎలాగూ పట్టభద్రులు గత ఎన్నికలలో కొర్రు కాల్చి వాతలు పెట్టారు. వారికి ఇస్తాన్న నిరుద్యోగ భృతి ఎలాగూ ఇవ్వలేదు. ఉద్యోగాల నోటిఫికేషన్ లు వేయలేదు. ఇంకా పట్టభద్రులు మనకేం అండగా ఉంటారనుకున్నారేమో గులాబీ బాస్ ఎప్పటిలాగే తన నిర్ణయం తాను తీసేసుకోవడంతో కేడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతుంది.కరీంనగర్ మాజీ మేయర్, సివిల్ సప్లై కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తాను పోటీ చేస్తానని ముందుకు వచ్చినా కేసీఆర్ గ్రీన్ సిగ్నెల్ ఇవ్వడం లేదంట. ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డారు. హరికృష్ణ తన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ గా పోటీ చేయడానికి ముందుకు వచ్చి నాలుగు నెలల ముందు నుండే పట్టభద్రుల ఓటర్లను కలుస్తున్నారు. పట్టభద్రుల్లో హరికృష్ణకి పాజిటివ్ నెస్ ఉండడంతో బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ తరుపున హరికృష్ణ బరిలో ఉంటే గెలిచే అవకాశం ఉందని కెటీఆర్, హరీష్‌రావుల దృష్టికి తీసుకెళ్లారంట. వారు ఆ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తే.. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎట్టి పరిస్థితుల్లో పోటీ చేసే అవకాశం లేదని ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశారంట. కేసీఆర్ దానికే ఫిక్స్ అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో? ఇప్పటి నుంచే పార్టీ కేడర్ ఊహించేసుకుంటుందంట.

మొదటిపేజీ తరువాయి

## మళ్లీ విస్తరణకు బ్రేక్

ముందుకు వెళతామన్నారు. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలన్న ఆలోచన తమకు లేదన్నారు. తనకు ఉన్న అవకాశం మేరకు అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నామని ఆయన చెప్పారు. కులగణన ఆషామాషీగా చేసింది కాదని, ఎంతో పకడ్బందీగా చేశామని సిఎం రేవంత్ తెలిపారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని కులగణన సర్వే చేశామని ఆయన అన్నారు. కులగణనతో ముస్లిం రిజర్వేషన్‌లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయ్యిందన్నారు. కులగణనతో బిసిలు ఐదున్నర శాతం పెరిగారని, బిసిలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సిఎం వివరించారు. పిసిసి కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందని, ఈ విషయంలో ఈ రోజు లేదా రేపు ప్రకటన ఉంటుందన్నారు.తనకు, రాహుల్ గాంధీకి మధ్య గ్యాప్ ఉందన్న ప్రచారంపై రేవంత్ రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీకి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ తాను ఎప్పికప్పుడు రాహుల్ తో ఫోన్ లో మాట్లాడి రాష్ట్ర విషయాలు వివరిస్తున్నానని తెలిపారు. అది బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం మాత్రమేనని అన్న రేవంత్ తాము నిర్వహించని కులగణనపై పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రస్తావించడాన్నికూడా ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ను తాము కోరలేదని కూడా ఆయన తెలిపారు. మంత్రి వర్గ విస్తరణపై... ప్రచారంపై తాము ఫోకస్ చేయడం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపైనే దృష్టి సారించామని రేవంత్ రెడ్డి తెలిపారు. కులగణన సర్వేను పక్కాగా చేశామన్న రేవంత్ రెడ్డి త్వరలో దీనిపై చట్టం కూడా తెస్తామని తెలిపారు. సర్వేలో ఐదు శాతం బీసీలు పెరిగారని ఆయన తెలిపారు. మంత్రివర్గ విస్తరణపై ఇంకాచర్చలు జరుగుతున్నాయన్న రేవంత్ అధినాయకత్వం ఎవరి పేరును నిర్ణయిస్తే వారే మంత్రులవుతారని అన్నారు. ఎమ్మెల్యేలు నలుగురు కూర్చుని మాట్లాడుకున్నంత మాత్రాన దానిని అసంతృప్తి అని ఎలా అంటారని ప్రశ్నించారు. . అర్జంటుగా అరెస్ట్ చేయించి జైల్లో వేయించాలన్న ఆలోచన తనకు లేదన్న ఆయన మంత్రి వర్గ విస్తరణ ఇప్పట్లో ఉండకపోవచ్చని అన్నారు.

## ఆపరేషన్ అరణ్య

సంబంధించి అటవీ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసాడు. అంతే కాకుండా అటవీ భూములను ఆక్రమించిన వారిపై కూడా ఆయన చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ మొదలు పెట్టాడు. ఈ రెండు అంశాలలో ఇప్పటి వరకు చిన్నవాళ్లను టార్గెట్ చేసింది చాలు, ఇక నుండి పెద్దవాళ్ళను టార్గెట్ చేయాలనీ ఈ సందర్భంగా పోలీసులకు ఆదేశాలు జారీ చేశాడు. ఈ ఆపరేషన్ ద్వారా ఆయన వన్య ప్రాణుల సంరక్షణ వైపు కూడా ప్రత్యేక ద్రుష్టి సారించాడు. అనేక ప్రాంతాల్లో ఏనుగులు అడవుల నుండి తప్పి పోయి జన సంచారం ఉన్న చోటుకి వచ్చి విధ్వంసం సృష్టించడం వంటివి మనం చాలానే చూసాము. అలాంటి పరిస్థితులను రాకుండా చేయడానికి ఆయన చర్యలు చేపట్టబోతున్నాడు.అంతే కాకుండా అటవీ భూములను విస్తరింపజేసి పచ్చదనం ఉట్టిపడేలా ఆయన పలు జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఓవరాల్ గా ఆయన పంచాయితీ శాఖలో ఎలాంటి విప్లవత్వమక మార్పులు తీసుకొచ్చాడో, అలాంటి మార్పులు అటవీ శాఖలో కూడా తీసుకొచ్చేందుకు ఫుల్ ఫోకస్ పెట్టాడు. ఇందులో ఆయన ఎంత వరకు సక్సెస్ అవుతాడో చూడాలి. అటవీ భూములను ఆక్రమించుకున్న వారిలో కేవలం వైసీపీ నాయకులు మాత్రమే కాదు, కూటమి నాయకులు కూడా ఉండొచ్చు. మరి వాళ్లపై కూడా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటాడా లేదా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. రాయలసీమ ప్రాంతం లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దందా ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మరి ఆయనకీ ఎదురుగ నిలబడి పవన్ కళ్యాణ్ అతన్ని ఆటలను అరికట్టగలడా లేదా అనేది చూడాలి. ఒకవేళ అరికట్టగలిగితే పవన్ కళ్యాణ్ హిస్టరీ క్రియేట్ చేసిన వాడు అవుతాడు.

## కేంద్ర మంత్రి నిర్మలాతో భట్టీ బేటీ

ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 తిరిగి చెల్లింపును వేగవంతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద, విభాగం 94(2) ప్రకారం, తెలంగాణకు రావలసిన వెనుకబాటుగా ఉన్న జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరారు. 201415 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం ప్రభుత్వ పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేసారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేసారు. .ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్కు కేటాయించిన అదనపు బాధ్యత (Excess Liability) మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశంపై చర్చించారు. . ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద నిధుల బదిలీ (Transfer of Funds) కోరుతూ విజ్ఞప్తి చేసారు. ఇరు తెలుగు రాష్ట్రాల పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, , చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేసులో పర్వేష్ వర్మ

కార్పొరేషన్ మేయర్‌గా ఉన్నారు. 1977 నవంబర్ 7న జన్మించిన వర్మ, ఆర్కే పురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని కిరోరి మాల్ కాలేజీలో చేరారు. ఫోర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుండి మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీని కూడా పొందారు.తొలిసారిగా 2013 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్‌పై మెహ్రౌలి నియోజకవర్గం నుండి పోటీ చేశారు. మెహ్రౌలి నియోజకవర్గం నుండి పోటీ చేసి కాంగ్రెస్ ప్రత్యర్థి యోగానంద్ శాస్త్రిని ఓడించారు. ఆయన 2014 లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నియోజకవర్గం నుండి ఎంపీగా విజయం సాధించారు. 2019లో తిరిగి ఇదే నియోజకవర్గాన్ని మరోసారి నిలబెట్టుకున్నారు. పార్లమెంటు సభ్యుడిగా, పార్లమెంటు సభ్యుల జీతభత్యాలపై జాయింట్ కమిటీ సభ్యుడిగా, పట్టణాభివృద్ధిపై స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. వర్మ 2024 ఎన్నికల్లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడ్డారు.2019 లోక్‌సభ ఎన్నికల్లో వర్మ తన కాంగ్రెస్ ప్రత్యర్థి మహాబల్ మిశ్రాను 5,78,486 ఓట్ల ఆధిక్యంతో ఓడించారు. వర్మ తన రికార్డును తానే బద్దలు కొట్టడమే కాకుండా ఢిల్లీలో అత్యధిక విజయ ఆధిక్యంతో అభ్యర్థిగా రికార్డు సృష్టించారు. వివాదాస్పద వ్యాఖ్యలకు పేరుగాంచిన వర్మ, 2020 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అరవింద్ కేజ్రీవాల్‌ను ఉగ్రవాది అని పిలిచిన తర్వాత ఎన్నికల సంఘం ఆయనపై 24 గంటల పాటు నిషేధం విధించింది.తాజాగా న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌తో ప్రత్యక్ష పోరులో పోటీ చేసిన పర్వేష్ వర్మ విజయం నమోదు చేసుకున్నారు. దీంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి రేసులో ముందు వరుసలో నిలిచారు.

## నిండా ముంచిన నలిలీ విత్తనాలు

జయభేరి, నల్గొండ:

సూర్యాపేట జిల్లాలో నకిలీ వరి విత్తనాలు కొని సాగుచేసిన రైతులు నిలువునా మోసపోయారు. వరి నాట్లు వేసిన రెండు నెలలోపే వరి కంకులు బయటికి వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని అన్నదాతలు కన్నీటి పర్యంతమయ్యారు. సూర్యాపేట జిల్లా పరిధిలోని చివ్వెంల, పెన్ పహాడ్, సూర్యాపేట, మోతే మాండలాల్లో పెద్ద ఎత్తున రైతులు మోసపోయారు. గ్రామాల్లో తిరిగి దిగుబడి ఎక్కువగా వస్తుందని, నకిలీ వరి విత్తనాలను రైతులకు ప్రైవేట్ కంపెనీల ఏజెంట్లు అంట కట్టినట్లు రైతులు వాపోతున్నారు. మాములుగా నాటు వేసిన 90 రోజుల్లో వరి ఈని, వరి కంకులు బయటికి వస్తాయి.. ఈ నకిలీ విత్తనాల వల్ల 45 రోజుల్లోనే వరి కంకులు బయటికి వచ్చి మొత్తం తాలులుగా మారిపోయిందని కన్నీటి పర్యంతం అవుతున్నరు. తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నరు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ

**జయభేరి, మార్కుక్, ఫిబ్రవరి 08:**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ వ్యాపారవేత్త కళ్లెపు నవీన్ రావు,బి ఆర్ ఎస్ యువ నాయకుడు చెప్యాల రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని విద్యార్థిని విద్యార్థులకు బుక్ మెటీరియల్ అందజేయడం జరిగిందని విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి నుంచి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకుని విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, గ్రామానికి తల్లి తండ్రులకు మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి రాములు గౌడ్,పాఠశాల చైర్మన్ బాలరెడ్డి,పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుపై నిర్లక్ష్యం తగదు

- సిపిఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 08 :**

మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భాగంగా ప్రాజెక్టులో భాగంగా భూనిర్వాసులైన వితంతు మహిళలను ఒంటరి మహిళలను కుటుంబంగా గుర్తించి ప్యాకేజీ ఇవ్వాలని ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అధికారులు అమలు చేయాలని గజ్వేల్ నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శిశివలింగ కృష్ణ కోరారు మల్లన్నసాగర్ ముప్పు గ్రామాలలో ఎటిగడ్డ కిష్టాపూర్, పల్లెపహాడ్, వేముల గట్టు, ఎర్రవల్లి, సింగారం, లక్ష్మాపూర్, రాంపూర్, గ్రామాలలో సుమారు 500 పైగా ఒంటరి మహిళలు వితంతు మహిళలు ఉన్నారు. వారికి కుటుంబం గా గుర్తించి ప్యాకేజీ యాలని హై కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. ఆ కోర్టు తీర్పును తక్షణమే అమలు చేయాలి ఇప్పటికే గజ్వేల్ ఆర్డీఓ ఆఫీసులో ఉన్నటువంటి సుమారు 100 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసి అర్హులైన ముప్పు గ్రామ ప్రజలకు అందించాలి ఇప్పటికే ప్యాకేజీలు రాక ప్లాట్లు ఇయ్యక ఇల్లు రిజిస్ట్రేషన్ కాక ముప్పు గ్రామప్రజలు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వారికి హైకోర్టు తీర్పును అమలుచేసి తక్షణమే ప్లాట్లు ఇల్లు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయాలని బాధ్యతల పక్షాన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానందరెడ్డి, జిల్లా కౌన్సిలు నెంబర్ స్వర్గం రాజేశం, సిపిఐ పార్టీ నాయకులు పోచయ్య, రాజం, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

## ఘోర రోడ్డు ప్రమాదం

- తండ్రి కొడుకులు మృతి ఒకరికి తీవ్ర గాయాలు



**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 08 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ చేగుంట రోడ్డులో తండ్రి కొడుకులు మృతి ఒకరు తీవ్రగాయాలైన సంఘటన చేసుకుంది. వివరాల్లోకెళితే దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన చిట్యాల వేణు 45 కుమారులు ఇద్దరు కలిసి స్కూటీపై చేగుంట నుండి తిరిగి వస్తుండగా చెట్ల నర్సంపల్లి రోడ్డులో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే వేణు, తన పెద్ద కుమారుడు శివ 15 మృతిచెందగా చిన్న కుమారుడు సాయి 13 తీవ్ర గాయాలతో బయటపడ్డారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే

- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మల్లారెడ్డి



**జయభేరి, ఫిబ్రవరి 8:**

శామీర్ పేట మండలం బాబాగూడ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు బండి వంశీ గౌడ్ ఇటీవల మృతి చెందారు. కాగా శనివారం ఆయన కుటుంబ సభ్యులు వంశీగౌడ్ దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై వంశీ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. వంశీ గౌడ్ మరణం చాలా బాధాకరం అని అతని కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్ల వేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చీపురును ఛీ కొట్టి.. కమలాన్ని వికసించారు

- ఢిల్లీ లో అయిన గల్లీ లో అయినా బిజెపినే
- గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు
- తెలంగాణ, కర్ణాటక కాంగ్రెస్ పాలనను చూసి చీకొట్టిన ఢిల్లీ మేధావులు

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 08 :**



ఢిల్లీలో బిజెపి గెలుపుతో గజ్వేల్ పట్టణంలో విజయోత్సవ సంబరాలు బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్,మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ, ఆనందోత్సాహాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు.. ధరం గురువా రెడ్డి,మాదాడి జస్వంత్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 27 ఏళ్ళ తర్వాత ప్రజలు ఢిల్లీ పీఠానికి పట్టం కట్టారని, ఢిల్లీ ప్రజలు చీపిరితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని, అవినీతి,కుంభకోణాలు, జైలు పార్టీలు మాకు వద్దని ఢిల్లీ ఓటర్లు భావించారన్నారు.

ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని, మేధావి వర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మేధావి వర్గం, ఉద్యోగ ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో మీ సమస్యల గురించి ప్రశ్నించేది బీజేపీ ఒక్కటే అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, పిడిచేడ్ వెంకట్ రెడ్డి, కుడిక్యాల రాములు, ఉప్పల మధుసూదన్, సిల్వేరి జనార్ధన్, చేప్యాల వెంకట్ రెడ్డి, నాగు ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, భాస్కర్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, బార్ అరవింద్, ఐల మహేందర్, కొన్ని రాజశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చేన్నోజి నీరజ, మంతురి మమత,స్వరాజ్య లక్ష్మి, దుబ్బకుంట భక్తమాల, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే గజ్వేల్ లో సీఎం పర్యటన

- గజ్వేల్ మున్సిపల్ ను కాంగ్రెస్ ఖాతాలో వేస్తాం
- ప్రజల్లో.. కాంగ్రెస్ పథకాలపై విస్తృత ప్రచారం చేయండి
- రెండో వార్డు కాంగ్రెస్ అధ్యక్షులుగా మల్లారెడ్డి, రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా కప్ప మహేష్.
- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 08 :**



గజ్వేల్ మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేసి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఒకటవ, రెండవ వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యం చేయాలని స్పష్టం చేశారు. త్వరలోనే గజ్వేల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా గత పాలకుల తప్పిదాల ఫలితంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకోగా, సరిచేసి అర్హులకు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు పంపిణీ చేస్తుండగా, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన చేపట్టడంతో ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నట్లు విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీల అమలులో ముందుండగా, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ కల్పన, రైతు సంక్షేమం, నేతన్నల ఆర్థికాభివృద్ధి, మహిళాభ్యున్నతి, దళితుల సంక్షేమం తదితర అంశాలకు ప్రాధాన్యత నిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా గజ్వేల్ నియోజకవర్గం నుండి కెసిఆర్ ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటు లేకపోగా, ఇతర నేతలు పెత్తనం చెలాయించినట్లు విమర్శించారు. దీంతో గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోగా, పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్థానికంగా ఉన్న నేతలకే అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రెండో వార్డు అధ్యక్షులుగా మల్లారెడ్డి, రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా కప్ప మహేష్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్లు షహనా సమీర్, సుభాష్ చంద్రబోస్, రాంచంద్ర చంద్ర చారి, మాజీ సభ్యులు షరీఫ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు కొండల్ రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, రాజు గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం ను కలిసిన గజ్వేల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు

**జయభేరి, ములుగు, గజ్వేల్, ఫిబ్రవరి 08 :**

మండల పరిధిలోని ఎరవెల్లి గ్రామ శివారులో శాసనసభ పక్ష నేత మాజీ సీఎం కేసీఆర్ ను అయన వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ నియోజకవర్గ ముదిరాజ్ అధ్యక్షులు నగష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపై ప్రజలకు అర్థం అయిందని అనంతరం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆరెస్ గెలుపు దిశగా పని చేయాలనీ నగేష్ ముదిరాజ్ కు తెలిపినట్టు వారు పత్రికముఖంగా తెలిపారు.

# క్యాన్సర్ నిర్మూలన ధ్యేయంగా సత్యసాయి సేవా సమితి

- వర్గల్లో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం

**జయభేరి, వర్గల్ ఫిబ్రవరి 08:**




క్యాన్సర్ వ్యాధి నిర్మూలన ధ్యేయంగా సత్య సాయి సేవ సమితి పనిచేస్తుందని సత్యసాయి సేవా సంస్థల స్టేట్ మెడికల్ కోఆర్డినేటర్ భాస్కరరావు పేర్కొన్నారు. వర్గల్ మండల కేంద్రంలో శుక్రవారం క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని శ్రీ సత్య సాయి సేవా సంఘం తెలంగాణ (మహిళ) విభాగం ఆధ్వర్యంలో MNJ క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ సౌజన్యంతో బస్సు ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సత్యసాయి సేవా సంస్థల మెడికల్ కోఆర్డినేటర్ భాస్కర్ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరాలను నిర్వహించి సుమారు 5600 మంది కి టెస్టులు చేయడం జరిగిందన్నారు. అందులో కొంతమంది వ్యాధిగ్రస్తులకు హాస్పటల ద్వారా మందులను అందజేసి వారికి వ్యాధి నయం చేసే విధంగా తోడ్పడడం జరిగిందన్నారు. వర్గల్ మండల కేంద్రంలో 110 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామ సేవా మహా యజ్ఞం టీమ్ మెంబర్ వెంకట నరసింహారెడ్డి, జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు యమునారాణి, డాక్టర్ సత్యకుమార్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, సత్యసాయి సేవా కమిటీ సభ్యులు పాండుగౌడ్, భాషయ్య గౌడ్, బైరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి శనివారం బహుమతులు ప్రధానం చేశారు. చిన్నతనం నుండే విద్యార్థులకు పాఠ్యాంశాలను బట్టి పట్టించడం కాకుండా,సామాజిక బాధ్యతలను నేర్పించాలని తమ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ నిర్వహించామని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు.




## ఏబీవీపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఖేలో భారత్ క్రీడోత్సవాలు



**జయభేరి, దేవరకొండ :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నల్గొండ జిల్లా దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ క్రీడోత్సవాలు భాగంగా రెండవ రోజు కళాశాలల విద్యార్థులతో కబడ్డీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకురి శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో యువత రోజు రోజుకు మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసై ఏంతో మంది విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు.విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వంటి స్వాతంత్ర సమరయోధులను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొవాలని తెలిపారు. వివేకానందఒక అప్పటి కాలంలో దేశానికి సైనిక దళాన్ని, దేశభక్తులను,స్వాతంత్ర సమరయోధులను అందించినటువంటి పంజాబ్ రాష్ట్రం నేడు మత్తు పదార్థాలకు, వ్యసనాలకు అలవాటు పడి పంజాబ్ రాష్ట్రం నాశనం అవుతుంది అని మాట్లాడారు. భగత్ సింగ్, రాజ్ గురు , సుక్దేవ్ లాంటి మహా వీరులు పుట్టిన ఈ నెలలో నా దేశ యువత నేడు మత్తుపదర్థలకు అలవాటు పడి చెడిపోతున్నారు అని అన్నారు. దేశంలో క్రీడారంగంలో యువకులను రాణించాలని అన్నారు.ఖేలో భారత్ అనేది దేశంలోనీ ప్రతీ కలశాల, పాఠశాల క్యాంపస్ లలో ఏబీవీపీ నిర్వహిస్తుందని నషా విముక్త్ భారత్ ను తయారు చేయడమే ఏబీవీపీ ఏకైక లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ , నగర కేలో భారత్ కన్వీనర్ యనమల హేమ సుందర్, గాయత్రి ఒకేషనల్ కళాశాల ప్రెసిడెంట్ సంజయ్ కృష్ణ, రామాచారి, వంశీ, వికాస్, బన్నీ, నరేష్ విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్ష



జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 08 :

జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్ సిద్దిపేట జిల్లాలో 2025 26 విద్యా సంవత్సరానికై తొమ్మిదవ తరగతి మరియు 11వ తరగతిలోని పరిమిత ఖాళీల భర్తీకై నిర్వహించిన ప్రవేశ ఎంపిక పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసిందని విద్యాలయ ప్రిన్సిపల్ డి రాజేందర్ తెలియజేశారు. 11వ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తము 1621మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 1114 మంది హాజరయ్యారు. 507 మంది గైర్హాజరయ్యారు. హాజరు శాతము 68.72%. తొమ్మిదవ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 989 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 563 మంది హాజరయ్యారు 426 మంది గైర్హాజరయ్యారు. 56.93% హాజరయ్యారని తెలిపారు.ఈ రెండు ప్రవేశ పరీక్షల నిమిత్తము మొత్తము 10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. 11వ తరగతి ప్రవేశ పరీక్షకు ఆరు పరీక్ష కేంద్రాలు మరియు తొమ్మిదవ తరగతి ప్రవేశ పరీక్షకు 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని.గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మరియు జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్లో ఏర్పాటు చేసిన అన్ని పరీక్ష కేంద్రాలను నాయక్ తాసిల్దారులైన భార్గవ్ రామ్ నాయక్ మరియు భాస్కర్ ఫ్లయింగ్ స్క్వాడ్ రూపంలో సందర్శించారు. పరీక్ష నిర్వహణపై వారు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. అదే విధంగా గజ్వేల్ మండల విద్యాధికారి కూడా అన్ని పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగింది. జవహర్ నవోదయ ప్రిన్సిపల్ శ్రీదాసి రాజేందర్ మొత్తం పది పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి ప్రవేశ పరీక్ష విజయవంతంగ నిర్వహింపడం పట్ల తన హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రవేశ ఎంపిక పరీక్ష సజావుగా జరిగేందుకు మొదటి నుంచి సహకరిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా మండల విద్యాధికారులకు, విద్యాశాఖ అధికారులకు మరియు వారి సిబ్బందికి,ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పరీక్ష విజయవంతమైనందుకు సహకరించిన జవహర్ నవోదయ విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ రమేష్ అనుచూరి, jnvst ఇన్చార్జి శ్రీనివాస్ రావు,విద్యాలయ అధ్యాపక అధ్యాపకేతర బృందము, వివిధ పరీక్ష కేంద్రాల్లో పని చేసిన ఇన్విజిలేటర్ లందరికీ ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీదాసి రాజేందర్ తన ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.




## ఢిల్లీలో బీజేపీ గెలుపుతో శామీర్ పేటలో పార్టీ నేతల సంబరాలు

- బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్న కార్యకర్తలు
- మోడీ సారథ్యంలో పార్టీ మరింత పుంజుకుంటుంది - మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్

జయభేరి, ఫిబ్రవరి 8:

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో కమలం పార్టీ అఖండ విజయం సాధించడంతో మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని అయిన ఢిల్లీలో బీజేపీ గెలుపు సరికొత్త అధ్యాయం అని అన్నారు. గత 27 ఏళ్లుగా హోదాలో ఉన్న పార్టీలు ఈ ఎన్నికల్లో చిత్తయ్యాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఢిల్లిలో కమలం వికసించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు యాదగిరి మండల మాజీ బీజేవైఎం అధ్యక్షులు శరత్ కుమార్, మంచినీళ్ళ లక్ష్మణ్, రమేష్, నీరుడి అశోక్, మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

- ప్రభుత్వ వైఖరి పట్ల నల్ల బ్లాడ్జిలతో వీఆర్ఏల నిరసన



జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 08:

వీఆర్ఏ లను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని వీఆర్ఏ జేఏసీ తీవ్రంగా ఖండిస్తూ గురువారం వీఆర్ఏలు వర్గల్ తహసీల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్లాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వీఆర్ఏ జేఏఎస్ నాయకులు మాట్లాడుతూ.. 2022లో 80 రోజుల సుదీర్ఘ సమ్మె పోరాట ఫలితంగా గత ప్రభుత్వం జీవో నెంబరు 81, 85 లను విడుదల చేసిందన్నారు. ఆ జీవో ని అనుసరించి రాష్ట్రంలో ఉన్న 20,555 మంది వీఆర్ఏ ల్లో 16,758 మంది వీఆర్ఏ లకు పదోన్నతులు ఇచ్చి ఇతర శాఖల్లో సర్దుబాటు చేసింది. ఆ జీవోలో ఉన్న 3797 మంది వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి 19 నెలలు గడుస్తున్న నేటికీ వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదన్నారు. పలుమార్లు ముఖ్యమంత్రి రెవిన్యూ శాఖ మంత్రిని రెవెన్యూ అధికారులను కలిసి సమస్య విన్నవించి అనేక నిరసనలు తెలిపినా ప్రభుత్వం సానుకూలంగా స్పందించని కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతుంది. జీవో ఇచ్చి 19 నెలలు కావస్తుందని, ప్రభుత్వం విఆర్ఏ ల సమస్యల పరిష్కారం కోసం కమిటీని వేసి సంవత్సరం అవుతుంది ఇప్పటివరకు ప్రభుత్వం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తుంది? రెవిన్యూ శాఖ మంత్రి సీసీఎల్ఏ వీఆర్ఏ వారసులతో ఎందుకు చర్చించడం లేదు సమస్య పరిష్కరించుటకు ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవడం లేదు? వీఆర్ఏలు 300 మంది పైగా మరణించిన అనేకమంది వీఆర్ఏ వారసులు ఆత్మ హత్యలు చేసుకుంటున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలైన వీఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జీవో నెంబర్ 81,85 ప్రకారం వారసులకి ఆర్డర్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మల్లేష్, , నర్సింలు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ బాలికల కళాశాలకు గుర్తింపు రావడం అభినందనీయం

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండల పరిధిలోని మైనంపల్లి గ్రామం వద్ద ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ బాలికల కళాశాలకు న్యాక్ B++ గ్రేడ్ గుర్తింపు వచ్చుటకు సహాయ సహకరాలు అధించినందుకు నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రియ, అధ్యాపకుల బృందం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బందికి ఎమ్మెల్యే అభినందించి, భవిష్యత్తులో కూడా కళాశాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్ నాయక్,వైస్ ప్రిన్సిపాల్ దివ్య,జ్ఞానేశ్వరి,శ్యామల తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ఎఫెక్టే నేటి ఢిల్లీ ఎన్నికల ఫలితాలు

- కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా రావటానికి కారణం
- రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే తరహా ఫలితాలు ఉంటాయి
- మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జయభేరి, దేవరకొండ :

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ఎఫెక్టే నేటి ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా రావటానికి కారణం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ......కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వ వైఫల్యాలే ఈ ఫలితాలకు కారణం అని ఆయన అన్నారు.ఇక్కడ ప్రభుత్వం నడపడం చేతకాని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ స్టార్ కాంపైనర్ గా ఊపుకుంటూ వెళ్లి ఢిల్లీలో ప్రచారం చేస్తే ఇలా ఉంటుంది అని ఆయన హెద్దేవా చేశారు. పార్టీపై ఉన్న నమ్మకం పూర్తిగా పోయి బోర్లా పడ్డాడు అని ఆయన ఆరోపించారు.వీళ్ళ వైఫల్యమే కాంగ్రెస్ పార్టీ కి దేశ రాజధానిలో పరువు తీసేల చేసింది అని ఆయన అన్నారు.రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే తరహా ఫలితాలు ఉంటాయి అని ఆయన తెలిపారు.వచ్చే జనరల్ ఎలక్షన్స్ లలో కూడా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఇదే తరహాలో గుండు సున్నా రావడం ఖాయం అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పని అయిపోయింది. మొన్న మహారాష్ట్ర, ఇయ్యాల ఢిల్లీలో ఎక్కడా ప్రజలు పట్టించుకోలేదు అని ఆయన అన్నారు.లోకల్ బాడీ ఎన్నికల్లో ఇక్కడా అదే జరుగుతుంది అని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే ప్రజలు తిరగబడుతున్నారు అని ఆయన అన్నారు.పంటలకు నీళ్లు ఇయ్యలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఇప్పుడు ఉన్నది అని ఆయన చెప్పారు.రేషన్ కార్డులకు మీ సేవా దరఖాస్తుల పేరిట ఇంకెన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారు అని ఆయన అడిగారు.ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్నరు. కుల గణనలో వివరాలు తీసుకున్నరు. గ్రామ సభల పేరిట డ్రామా చేశారు. ఇప్పుడు మల్లా మీసేవలో దరఖాస్తులు అంటున్నరు.పథకాల పేరిట ఇన్నాళ్లు మీరు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసిన గారడీ నేనా?ప్రజా పాలన, గ్రామ సభల దరఖాస్తులకు విలువ లేదా?బిఆర్ఎస్ పాలనలో దరఖాస్తు లేకుండా, దస్త్రం లేకుండా తెలంగాణలో పథకాల అమలు జరిగింది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు అంటూ మోసం చేస్తున్నారు.జనాల్లో గందరగోళం సృష్టిస్తున్నారు.పేదలకు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే మీ ప్రభుత్వ దృష్టి ఉంది.దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, 14 నెలల పాలనలో మీరు చేసిందేమి లేదు.దరఖాస్తుల పేరిట కాలం వెళ్లదీయడం మానేసి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయండి అని ఆయన తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు, ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేసి, నిరుపేదలకు, రైతులకు బాసటగా నిలవండి అని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు నేషనల్ అసెస్ మెంట్ అక్రెడిటేషన్ కౌన్సిల్




జయభేరి, దేవరకొండ :

తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నాణ్యత ప్రమాణాలపై ఇచ్చే గుర్తింపు ప్రక్రియలో అనగా నేషనల్ అసెస్మెంట్ అక్రెడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం రెండు రోజులు(27, 28) కళాశాలను సందర్శించారు. ఈ న్యాక్ బృందం సందర్శనార్థం తర్వాత 6/2/25 రోజున ఫలితాలను విడుదల చేశారు. ఈ యొక్క ఫలితాలలో TGTWRDC దేవరకొండ కళాశాలకు B++ గ్రేడ్ ఇవ్వడం జరిగింది. న్యాక్ బృంద సందర్శనలో భాగంగా డిప్యూటీ సెక్రటరీ పద్మ మేడం, OSD డాక్టర్.నీరజ సిన్హామేడం, రీజనల్ కోఆర్డినేటర్ ఈ. బలరాం న్యాక్ బృంధంతో అకాడమిక్ నాన్ అకాడమిక్ తరగతిగదులను, డార్మెట్రి, ప్రయోగశాలల ను పరిశీలించడంతో పాటు కళాశాల విద్యార్థినుల తల్లి దండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాల నాయక్ మాజీ ఎంపీటీసి కొర్రా రామ్ సింగ్ సహాయ సహకారాలను పొందడం జరిగింది. కళాశాలకు B++ గ్రేడ్ వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం హరిప్రియ మేడం మాట్లాడుతూ మా కళాశాలకు B++ గ్రేడ్ రావడం మా అధ్యాపకులు విద్యార్థినిలు, సిబ్బంది కృషి ఫలితం అన్నారు. ఈ గ్రేడు మా కళాశాలకు నాణ్యతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు ఈ గ్రేడ్ తో ఉత్సాహంతో ఉన్నారు. ఈ గ్రేడింగ్ ప్రకారం మా కళాశాలకు అన్ని అంశాల్లో ప్రత్యేక ప్రాధాన్యత వస్తుంది.ఈ సందర్భంగా సెక్రటరీ కె. సీతాలక్ష్మి ఐఏఎస్ మేడం మరియు రీజనల్ కోఆర్డినేటర్ ఈ. బలరాం, అడిషనల్ సెక్రటరీ పి. మాధవిమేడం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియమేడం, ఐక్యుఎసి కోఆర్డినేటర్ జ్ఞానేశ్వరి హర్షం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ పీఠం బిజెపి కైవసం

- బాణాసంచా కాల్చి స్వీట్లు తినిపించుకున్న బిజెపి నాయకులు



జయభేరి, దేవరకొండ :

భారతీయ జనతా పార్టీ దేవరకొండ బిజెపి మున్సిపాలిటీ శాఖ అధ్యక్షులు వస్కులసుధాకర్ ఆధ్వర్యంలో 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠం బిజెపి కైవసం చేసుకోవడంపై ఊరేగింపు, బాణాసంచా కాల్చి సీట్లు పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ, ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్, ఇడం రవికుమార్, అప్పం అజయ్, రెడ్డి శంకర్, చండేశ్వర్ పోలగొని గణేష్, అర్ధం రమేష్,కాసుల శంకరయ్య, వలసాని వెంకన్న, జిల్లా మల్లేష్, గార్లపాటి గోపి, చిలక రాజు బిక్కు, పగిళ్ల రాము, సైదులు, కామోజీ పని, తిరుపతి గౌడ్, ఎర్ర బిక్షపతి, బెల్లి మహేష్ అవ్వాలి శేఖర్, వనం శ్రీను నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో కులగణన చిచ్చు

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కులగణన ఆ పార్టీలో చిచ్చు పెట్టింది. దీనిపై ప్రతిపక్షాల కంటే ముందుగానే కాంగ్రెస్ నేతలే ఫైర్ అవుతున్నారు. బీసీల జనాభా తగ్గించేసి అగ్రకులాలకు పెద్ద పీట వేశారని ఆరోపిస్తున్నారు. అలా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గళం వినిపించిన మొదటి వ్యక్తి కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. ఆ కుల గణన సర్వేను జానారెడ్డి లెక్కలతో ఆయన పోల్చి తగులబెట్టారు. దీంతో కాంగ్రెస్‌లో ఒక్కసారిగా రాజకీయం కాక రేపింది. దేశంలో బీసీ కులగణనపై కాంగ్రెస్ పార్టీ ఓ స్టాండ్ తీసుకొని పోరాటం చేస్తోంది. బీసీలకు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో పెద్ద పీట వేసేలా వారి జనాభాపై గణన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సర్వేలు చేస్తూ కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఈ క్రమంలో కేంద్రంపై ఒత్తిడి పెంచడం పక్కన పెడితే సొంత పార్టీలో కుంట్లకు కారణమవుతోంది. కాంగ్రెస్ అధినాయకత్వం ఆలోచనకు అనుగుణంగా తెలంగాణలో ప్రభుత్వ నడుచుకుంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు, ఎన్నికల సందర్భంలో, ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీ కులగణనపై ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ప్రత్యేకంగా బీసీ డిక్లరేషన్ చేశారు. ప్రచారంలో కూడా ఇదే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత బీసీ గణనపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మొత్తానికి యాభై రోజుల్లోనే సర్వే పూర్తి చేసి బీసీ గణన పూర్తి చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా సర్వే ఫలితాల చాలా మందికి ఆగ్రహం తెప్పించాయి. గతంలో ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కలకు ఇప్పుడు ప్రభుత్వం విడుదల చేసిన లెక్కలకు చాలా తేడాలు ఉన్నాయని ఫైర్ అవుతున్నారు.ఇదంతా ప్రతిపక్షాలు చేస్తే ఎలాంటి అధికార పార్టీ ఏదో ప్రతి విమర్శలతో సమాధానం చెప్పుకోగలుగుతుంది. కానీ సొంత పార్టీలో సర్వే వివాదం ఇప్పుడు కాంగ్రెస్‌లో కాకపుట్టిస్తోంది. సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ సర్వేను పూర్తిగా తప్పుపట్టారు. సర్వే బయటకు వచ్చిన రోజే వాటిని మంటల్లో కాల్చి బూడిద చేశారు. అంతేకాకుండా సొంత పార్టీలోని ఓ వర్గం నేతలపై మండిపడ్డారు. వాళ్ల ప్రభావంతోనే తప్పుడు లెక్కలతో సర్వే అంటూ ప్రజల ముందు ఉంచారని విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై చేసిన కామెంట్స్‌తోపాటు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీసుకున్న స్టాండ్‌పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం తీన్మార్ మల్లన్నపై గుర్రుగా ఉంది. అన్నింటికీ సమాధానం చెప్పాలని ఆయనకు కాంగ్రెస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఇప్పుడు ఈ షోకాజ్ నోటీసుపై కూడా మల్లన్న మండిపడుతున్నారు. బీసీల కోసం మాట్లాడితే నోటీసులు ఇస్తారా అంటూ ఫైర్ అవుతున్నారు. ఈ కులగణనను తప్పుదారి పట్టించిన వారికే నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది బీసీల జనాభాను గల్లంతు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని బీసీల నుంచి దూరం చేయాలని కొందరు చూస్తున్నారని మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధినాయకత్వం స్టాండ్ క్లియర్‌గానే ఉందని కానీ రాష్ట్ర ప్రభుత్వం తీరే అభ్యంతరంకరంగా ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే బీసీలకు షోకాజ్ నోటీసులు ఇచ్చేలా చేస్తున్నారని మండిపడ్డారు. తాను నమ్మే బీసీలు ఈ నోటీసులు సమాధానం ఇవ్వమంటే పన్నెండో తేదీలోపు ఆన్సర్ చేస్తానని అన్నారు. తీన్మార్ మల్లన్న ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తాను గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై పోరాడినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు ఎక్కడ పడుకున్నారనే మాటలు అందులో భాగమేనంటున్నారు. తనపై విమర్శలు చేసే వారంతా రాజీనామా చేస్తే తానూ రాజీనామా చేస్తానని ఎవరిబలం ఎంతో తెలుస్తుందని సవాల్ చేశారు. కాంగ్రెస్ నాయకత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు మల్లన్న రెడీ అవుతున్నారని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు.

## పిల్లి.. తెచ్చిన లొల్లి

జయభేరి, నల్గొండ:



నల్లగొండ జిల్లా కేంద్రంలో ఒక పిల్లి కేసు పోలీసులకు తలనొప్పులు తేస్తోంది. స్థానికంగా వుంటున్న పుష్పలత తన కూతురి కోసం మూడేళ్ల కిందట చిన్న పిల్లి కూనను కొని తెచ్చి పెంచుకుంది. కొద్ది రోజుల కిందట ఆ పిల్లి ఇంటి నుంచి తప్పిపోయింది. కూతురు కి ఎంతో ఇష్టమైన పిల్లి కోసం ఆ కుటుంబం చుట్టు పక్కల వెతకని చోటే లేదు. ఈ క్రమంలో.. తెలిసినవాళ్లు పిల్లి పలానా వీధిలో కనిపించింది అని సమాచారం ఇచ్చారు. అయినప్పటికీ ఆ పిల్లి కోసం వెతికిన శ్రమ అంతా వృధా అయిపోయింది. హఠాత్తుగా వారం కిందట ఇంటి గేటు ముందు ఆ పిల్లి ప్రత్యక్షం అయింది. ఆ పిల్లి దిన పరిస్థితి చూసి శుభ్రంగా పిల్లికి స్నానం చేయించి.ముస్తాబు చేశారట. ఆ పిల్లి మెడలో ఉన్న ట్యాగ్ కు ఫోన్ నెంబర్ చూసి అవాక్కయ్యారు. "మా పిల్లి మెడలో ట్యాగ్ కట్టి ఫోన్ నెంబర్ రాశారు. . ఆ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి.. ఇంతకీ ఎవరు మీరు..? మా పిల్లి మీ దగ్గర ఎందుకు ఉంది..?"అంటూ ప్రశ్నించారు. అవతలి వ్యక్తులు.. "మీ పిల్లి తెల్లరంగు ఉన్నది కదా.. మాది బ్రౌన్ కలర్ పిల్లి కదా..!" అని సమాధానం ఇచ్చారు. తమ పిల్లి ఇలా తప్పిపోయిందని, తమ ఇంటికి అవతల మూడో ఇల్లు సంబంధించిన వ్యక్తులు తమ పిల్లిని ఇంట్లో నుంచి బయటికి బంధించారంటూ పోలీస్ స్టేషన్ లో పుష్పలత ఫిర్యాదు చేపింది. మొదట పోలీసులు ఈ కేసును లైట్గా తీసుకున్నారు. కానీ ఆ మహిళ విషయాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. పోలీసులు అలర్ట్ అయ్యారట. వెటర్నరీ డాక్టర్ను పిలిపించి.. పిల్లికి డిఎన్ఏ టెస్ట్ కోసం శాంపిల్స్ స్వీకరించి.. ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. రిపోర్ట్ అందిన తర్వాత సదరు పిల్లి ఓనర్ ఎవరు అనేది తేల్చే పనిలో స్థానిక పోలీసులు పడ్డారు.



# ఎంతో సంతోషంగా ఉంది..

## ప్రధాని మోదీకి మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు

ప్రధాని మోదీ శుక్రవారం నాడు వేవ్స్ అడ్వైజరీ బోర్డు మెంబర్లతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఇందులో చిరంజీవి, సుందర్ పిచాయ్, సత్య నాదేళ్ల, ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్రా, అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, మోహన్ లాల్, రజినీకాంత్, అమిర్ ఖాన్, ఏఆర్ రెహమాన్, అక్షయ కుమార్, రణ్ బీర్ కపూర్, దీపిక పదుకొణె వంటి వారు పాల్గొన్నారు. ఆర్థిక రంగం కోసం దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఎలా జరుగుతుందో.. వినోద పరిశ్రమ కోసం అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సుగా WAVES (వేవ్స్)ను రూపొందిస్తున్నారు. వినోదం, సృజనాత్మకత, సంస్కృతిలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా అభివృద్ధి చేయడం దీని లక్ష్యం. ఈ మేరకు మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ..'ఇంతటి మహోత్తరమైన కార్యక్రమంలో భాగం చేసిన గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. వేవ్స్ అడ్వైజరీ బోర్డ్‌లో భాగం కావడం, ఇతర గౌరవనీయమైన సభ్యులతో పాటుగా నా ఆలోచనల్ని పంచుకోవడం ఆనందంగా ఉంది. మోదీ మానస పుత్రిక అయిన వేవ్స్ భారతదేశాన్ని ప్రపంచ వేదికలపై సగర్వంగా చాటుకునేలా చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. త్వరలో జరగనున్న అద్భుతాల కోసం మనమంతా ఎదురచూస్తుండాలి' అని అన్నారు. ఈ భేటీ మీద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ.. 'వినోదం, సృజనాత్మకత, సంస్కృతి ప్రపంచాన్ని ఒకచోట చేర్చే ప్రపంచ శిఖరాగ్ర సదస్సు అయిన వేవ్స్ అడ్వైజరీ బోర్డ్ విస్తృతమైన సమావేశం ఇప్పుడే ముగిసింది. అడ్వైజరీ బోర్డు సభ్యులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు, వారు తమ మద్దతును పునరుద్ఘాటించడమే కాకుండా భారతదేశాన్ని గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చడానికి మా ప్రయత్నాలను ఎలా మరింత మెరుగుపరచాలనే దానిపై విలువైన సలహాలు, సూచనల్ని పంచుకున్నారు' అని అన్నారు.

# తమన్ ఎమోషనల్ కామెంట్స్



ప్రస్తుతం ఇండస్ట్రీలో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్నాడు తమన్ . సినిమా ఏదైనా సరే తమన్ తన సంగీతంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. ఇక మాస్ సినిమాలకు తమన్ అందించే సంగీతానికి సపరేట్ ఫ్యాన్స్ బేస్ ఉంది. ముఖ్యంగా బాలకృష్ణ సినిమాలకు తమన్ ఓ రేంజ్ లో బ్యాగ్రౌండ్ స్కోర్ అందిస్తారు. అఖండ, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో తమన్ నందమూరి అభిమానుల అభిమాన మ్యూజిక్ డైరెక్టర్ అయ్యారు. ఫ్యాన్స్ ఇప్పుడు తమన్ ను నందమూరి థమన్ అని సరదాగా పిలుచుకుంటున్నారు. ప్రస్తుతం తమన్ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇదిలా ఉంటే తాజాగా తమన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆ ఇంటర్వ్యూలో తమన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఓ ఇంటర్వ్యూలో తమన్ మాట్లాడుతూ.. తన కెరీర్ లో ఎన్నో విషయాలను నేర్చుకున్నాను అని అన్నారు. అలాగే కొందరు వ్యక్తులను నమ్మి మోసపోయాను అని అన్నారు తమన్. ఈ ఇంటర్వ్యూలో తమన్ మాట్లాడుతూ.. "జీవితంలో ఏదో ఒక సమయంలో మనం కొందరు వ్యక్తులను గుడ్డిగా నమ్మి మోసపోతాము. నాకు కూడా అలానే జరిగింది. నేను చాలా మందిని నమ్మా.. కానీ నేను నమ్మిన వారే నాకు వెన్నుపోటు పొడిచారు అని అన్నారు తమన్. నా గురించి నా ముందు మంచిగా మాట్లాడి.. బయటకు వెళ్లి నాగురించి చాలా చెత్తగా మాట్లాడేవారు. అంతే కాదు కొందరిని నమ్మి చాలా డబ్బు కూడా పోగొట్టుకున్నాను. నా జీవితంలో ఎదురైనా ఒడిదుడుకులతో నేను ఎన్నో పాఠాలు నేర్చుకున్నాను అని అన్నారు తమన్. అలాగే ఆయన మాట్లాడుతూ.. నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం.. వర్క్ లో ఒత్తిడికి గురైనప్పుడు నేను వెంటనే గ్రౌండ్ కు వెళ్లి క్రికెట్ ఆడతా.. స్టార్ క్రికెటర్స్ ఆడే గ్రౌండ్ లో ఆడాలని ఎంతో ఆశ ఉండేది. కానీ అప్పట్లో అది కుదరలేదు అని బాధపడేవాడిని. కానీ ఇప్పుడు సెలబ్రెటీ క్రికెట్ లీగ్ పుణ్యమా అని ఆ బాధ తగ్గింది.



# గ్యాప్ ఇచ్చిందా..? వచ్చిందా..?

పన్నెండేళ్ల వయసులోనే నటన రంగంలోకి అడుగుపెట్టిన అవిక.. అతి చిన్న వయసులోనే ప్రేక్షకుల మదిలో స్థానం సంపాదించుకుంది. తెలుగులో ఉయ్యాల జంపాల సినిమా ద్వారా హీరోయిన్ గా మారింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత సినిమా చూపిస్తా మావ మూవీతో హిట్ అందుకుంది. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. పన్నెండేళ్ల వయసులోనే నటన రంగంలోకి అడుగుపెట్టిన అవిక.. అతి చిన్న వయసులోనే ప్రేక్షకుల మదిలో స్థానం సంపాదించుకుంది. తెలుగులో ఉయ్యాల జంపాల సినిమా ద్వారా హీరోయిన్ గా మారింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత సినిమా చూపిస్తా మావ మూవీతో హిట్ అందుకుంది. తెలుగులో పలు చిత్రాల్లో నటించి మెప్పించిన అవికా.. హిందీలోనూ సినిమాల్లోనూ ఛాన్స్ అందుకుంది. తెలుగు, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. అవికా నటనతోనే కాదు తన గ్లామర్ తోనూ ప్రేక్షకులను కవ్విస్తుంది. మొన్నామధ్య ఈ బ్యూటీ ఓ స్పెషల్ సాంగ్ చేసి ప్రేక్షకులను మెప్పించింది. తెలుగులో చివరిగా ఈ చిన్నది మాన్షన్ 24, వధువు వెబ్ సిరీస్ లల్లో నటించింది. ఇదిలా ఉంటే కొంతకాలంగా అవికా గోర్ సినిమాకు చిన్న గ్యాప్ ఇచ్చింది. సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది పెద్దగా యాక్టివ్ గా లేదు. దాంతో ఫ్యాన్స్ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఈ అమ్మడు ఎప్పుడెప్పుడు సినిమా చేస్తుందా.? అని ఎదురుచూస్తున్నారు.



# ఓటీటీలోకి వచ్చేసిన అప్సర రాణి

టాలీవుడ్ ఇండస్ట్రీలో అతి తక్కువ సమయంలోనే చాలా ఫేమస్ అయ్యింది అప్సర రాణి. ఫోర్ లెటర్స్ మూవీతో కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత క్రాక్, సిటీమార్, హంట్ చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ చేసి మరింత పాపులర్ అయ్యింది. ఇక డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన డేంజరస్ సినిమాలో కీలకపాత్ర పోషించింది. ఆ తర్వాత ఆర్జీవీ తెరకెక్కించిన బాలీవుడ్ మూవీ ఢీ కంపెనీలో ఓ సాంగ్ చేసింది. ఇటీవలే అప్సరరాణి కథానాయికగా రాచరికం సినిమాలో నటించింది. కొద్ది రోజుల క్రితమే ఈ సినిమా అడియన్స్ ముందుకు వచ్చింది. పొలిటీషియన్ గా ఛాలెంజింగ్ రోల్ లో కనిపించింది. ఈ సినిమా తర్వాత అప్సర రాణి ప్రధాన పాత్రలో నటించిన లేటేస్ట్ మూవీ తలకోన. నగేష్ నారదాసి దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది మార్చిలో థియేటర్లలో విడుదలైంది. అప్సరరాణి గ్లామర్, యాక్టింగ్ తలకొన సినిమాకు హైలెట్ అయ్యాయి. ఐఎమ్‌డీబీలో 8.7 రేటింగ్ కలిగి ఉంది. థియేటర్లలో ఇన్నాళ్లు అలరించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండానే ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదలైంది. ఫ్రీ స్ట్రీమింగ్ కాకుండా రెంటల్ విధానంలో విడుదలైంది. రూ.99 రెంటల్ ఛార్జెస్ గా ఫిక్స్ చేశారు. థియేటర్లలో విడుదలైన పది నెలల తర్వాత ఓటీటీలోకి వచ్చింది.






# క్రియేటివ్ పవర్‌హౌస్‌గా భారత్.. ముంబై వేదికగా వేవ్స్ సమ్మిట్

భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సమాయత్తమవుతోంది.. ఇండియా సాఫ్ట్ పవర్‌ను ప్రపంచంలో అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ఇప్పటికే ప్రణాళికలు రచించింది.. ఇందులో భాగంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతోంది. ఈ కీలక సమ్మిట్‌కు సంబంధించి ప్రధాని మోదీ భారతదేశంతోపాటు.. ప్రపంచంలోని పలు రంగాల ప్రముఖులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంభాషించారు. భారతీయ సినీ పరిశ్రమకు సంబంధించిన ప్రముఖ నటీనటులు, వ్యాపార వేత్తలతో మాట్లాడారు. సమ్మిట్ అడ్వైజరీ బోర్డు సమావేశంలో సలహాలు సూచనలను అడిగి తెలుసుకున్నారు. అయితే.. వేవ్స్ సమ్మిట్ 2025 గురించి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది.. మే 1 నుంచి 4 వరకు వేవ్స్ సమ్మిట్ ను నిర్వహించనున్నట్లు కేంద్ర సమాచార ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను శనివారం పంచుకున్నారు. మే 1 నుంచి 4వ తేదీ వరకు వేవ్స్ సమ్మిట్ ముంబై వేదికగా జరగనుందని.. ఎక్స్ వేదికగా పలు వివరాలను షేర్ చేశారు అశ్విని వైష్ణవ్..

ప్రపంచంలోనే సృజనాత్మక శక్తి కేంద్రంగా మారడానికి భారతదేశం పునాది వేస్తోందిని అందుకోసం WAVES సమ్మిట్ 2025 నిర్వహిస్తున్నట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. "ప్రధానమంత్రితో సలహా బోర్డు స్ఫూర్తిదాయక సమావేశం తర్వాత ప్రధాని మోదీ భారతదేశాన్ని ప్రపంచ కంటెంట్ హబ్‌గా మార్చడానికి మొదటి ప్రపంచ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (WAVES 2025) ను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.. ఈ సమ్మిట్ ప్రపంచంలోని అగ్రశ్రేణి మీడియా CEOలు, వినోద రంగంలోని అగ్రతారలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సృజనాత్మక కలిగిన ప్రముఖులను ఒకచోట చేర్చుతుంది.. వినోదం, సృజనాత్మకత, సంస్కృతిని మునుపెన్నడూ లేని విధంగా ఏకం చేస్తుంది.. మీ క్యాలెండర్‌లను గుర్తించండి. మీ కలలను సిద్ధం చేసుకోండి.. WAVESలో ప్రయాణించడానికి సిద్ధంగా ఉండండి" అంటూ ట్వీట్ చేశారు. మే 1నుంచి 4వ తేదీ వరకు ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో WAVES సమ్మిట్ 2025 జరుగుతుందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. కాగా.. భారతీయ సినీ పరిశ్రమకు సంబంధించిన ప్రముఖ నటీనటులు, వ్యాపార వేత్తలతో ప్రధాని మోదీ.. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భేటీ అయి.. వేవ్స్ సమ్మిట్ కోసం సలహాలు, సూచనలు తీసుకున్నారు. టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవితో పాటు బాలీవుడ్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, షారుఖ్‌ఖాన్, ఆమిర్‌ఖాన్, అనిల్ కపూర్, మిథున్ చక్రవర్తి, అక్షయ్‌కుమార్, హేమమాలిని, దీపికా పదుకొణె సమావేశానికి హాజరయ్యారు. దక్షిణాది నుంచి సూపర్ స్టార్ రజనీకాంత్, నాగార్జున, ఎ. ఆర్. రెహమాన్‌లకు అవకాశం దక్కింది.


Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com